# 19న విజయవాడలో ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- రూ.404 కోట్లతో స్వరాజ్య మైదానంలో 125 అడుగుల విగ్రహం
- విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- వైసీపీ దళిత నాయకులతో ప్రత్యేక సమావేశం, పోస్టర్ల ఆవిష్కరణ

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఈనెల 19న విజయవాడలోని స్వరాజ్య మైదానంలో రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారని కార్యక్రమానికి పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ వాదులు, దళితులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన వైసీపీ దళిత నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విజయవాడకు తరలివెళ్లడంపై చర్చించి విగ్రహావిష్కరణ పోస్టర్లను వారితో కలిసి విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతి గర్వపడేలా ప్రపంచంలో ఎక్కడా, ఎవరిదీ ఏర్పాటుకానంత పెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని 404 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విగ్రహం 125 అడుగుల ఎత్తు ఉండగా పీఠమే మరో 85 అడుగులు ఉంటుందన్నారు. అంబేద్కర్ విగ్రహంతోపాటు స్మృతివనంలో కన్వెన్షన్ సెంటర్, ఓపెన్ థియేటర్, చిన్నపిల్లల పార్కును కూడా సీయం జగన్ ప్రారంభిస్తారన్నారు. దళితులు, పీడితుల దేవుడు, రాజ్యాంగ నిర్మాత, జాతికి నాయకుడైన అంబేద్కర్‌కు జగన్మోహన్‌రెడ్డి మహా గౌరవం ఇచ్చారన్నారు. అంబేద్కర్ స్మృతివనం రాబోవు రోజుల్లో మంచి పర్యాటక ప్రాంతంగా విరసిల్లుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగే కార్యక్రమంలో అంబేద్కర్‌ను గౌరవించేవారు, దళితులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మీనుగ ఎర్రిస్వామి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, సి.పి.వీరన్న, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న, కూడేరు వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, నాయకులు మల్లప్ప, ఉమాశంకర్, జగదీష్, సంగప్ప, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువలో ఎస్మా కాపీలను నిమజ్జనం చేసిన అంగన్‌వాడీలు..!

- ఉరవకొండలో 33వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త



హంద్రీనీవా కాలువలోని కృష్ణా జలాల్లో ఎస్మా జీఓ కాపీలను నిమజ్జనం చేస్తున్న అంగన్‌వాడీలు

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించమంటే పట్టించుకోకపోగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉద్యమాన్ని నీరుగార్చడానికి ఎస్మా ప్రయోగించారంటూ అంగన్‌వాడీలు శనివారం మండల పరిధిలోని లత్తవరం గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువలో పారే కృష్ణ జలాల్లో ఎస్మాజీఓ నంబర్-2 కాపీలను నిమజ్జనంచేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో అంగన్‌వాడీలు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె శనివారం 33వరోజు కొనసాగింది. ఈక్రమంలోనే సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్‌తో కలిసి హంద్రీనీవా కాలువలో ఎస్మా జీఓ ప్రతులను నిమజ్జనం అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, రంగమ్మ, జ్యోతి, జయమ్మ, వెంకటలక్ష్మి, రబియా, గీత, శివగంగ, మస్తానమ్మ, ఎర్రమ్మ తదితరులు మాట్లాడుతూ తాము గొంతెమ్మ కోర్కెలు కోరవడంలేదని నాడు సీయం జగన్ తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని వివిధ సమస్యలను పరిష్కరించమని కోరుతున్నామన్నారు. అయితే వాటి పరిష్కారానికి చొరవ చూపకగా తమకు కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బేషజాలకు పోకుండా మా సమస్యలపై మానవత్వంతో స్పందించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త





సీయంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దృశ్యాలు



అనారోగ్యాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం సీయంఆర్ఎఫ్ కింద మంజూరు చేసిన ఆర్థిక సాయం చెక్కులను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పంపిణీ చేశారు. పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పట్టణానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన వైసీపీ దివంగత పట్టణాధ్యక్షుడు ఓబులేసు భార్య రాజేశ్వరికు 2 లక్షల రూపాయలు, డ్రైవర్స్ కాలనీకు చెందిన అనారోగ్యంతో మరణించిన యువకుడు చిరంజీవి తల్లి పిచ్చికుంట్ల ఉలిగమ్మకు 3.4 లక్షల రూపాయలు, కూడేరు మండలం కళగల్లు గ్రామానికి చెందిన అనారోగ్యంతో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యురాలు శ్రీదేవికు 65వేల రూపాయలు, బెలుగుప్ప మండలం అంకంపల్లికు చెందిన గొల్ల లక్ష్మికు 1.6 లక్షల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఎన్నో కుటుంబాలను ఆదుకొంటోందన్నారు. అనారోగ్యం, రోడ్డు ప్రమాదాల్లో మరణించినవారి కుటుంబాలకు అండగా ఉండటంతోపాటు వివిధ అనారోగ్యాలకు గురై చికిత్స పొందుతున్న వారికి సాయం అందిస్తూ వారిని ఆదుకొంటోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సి.పి.వీరన్న, యం.బసవరాజు, ఏ.సి.ఎర్రిస్వామి, జి.వన్నప్ప, సుబ్బమ్మ, రమేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

అగళి, జనవరి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని దొక్కలపల్లికి చెందిన రంగస్వామి, శిర పక్క నుంచి కర్ణాటక మద్యం పాకెట్లను 100 తెస్తుండగా పి.బ్యాడిగెర వద్ద ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో బస్సులో చెక్ చేయగా రంగస్వామి అనే వ్యక్తి వద్ద అక్రమ మద్యం 100 పాకెట్లుదొరికినట్లు ఎస్ఐ లావణ్య తెలిపారు. మద్యం స్వాధీనం చేసుకుని రంగస్వామిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల దృష్ట్యా ఎస్‌పి, డిఎస్పీల ఆదేశాల మేరకు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తరచూ మాతోపాటు సిఐ చెక్‌పోస్టును తనిఖీ చేస్తుంటారని తెలిపారు. తనిఖీల్లో భాగంగానే అక్రమ మద్యం దొరికినట్లు తెలిపారు. అక్రమ మద్యం, ఇసుక అక్రమరవాణా తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీవారి ప్రాకారోత్సవం

- లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త



పెన్నహోబిళంలో కన్నుల పండువగా జరుగుతున్న శ్రీవారి ప్రాకారోత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం మార్గశిర విదియ శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలు ధైర్యంగా ఉండాలి..

- పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలి.. - విశాల ఫెర్రర్

అగళి, జనవరి 13 ప్రభాతవార్త



ఒంటరి మహిళలకు న్యూట్రిషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి ఉన్నత పాఠశాలలో ఉన్న ఆర్డిటి ఆడిటోరియంలో ఒంటరి మహిళలకు న్యూట్రిషన్ పంపిణీ చేసే కార్యక్రమానికి ఆర్డిటి ఉమెన్ ఎన్ పవర్‌మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వయస్సులోనే భర్తను కోల్పోయిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఒంటరిమహిళలు ధైర్యంగాఉండాలని వారికిబంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నారు. ఆర్డిటి సంస్థ ఒంటరి మహిళలతోపాటు పిల్లలకు విద్య, వైద్య, ఆరోగ్య పరంగా అండగా ఉంటుందన్నారు. ఆర్డిటి సహకారంతో మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని, గ్రామానికి తల్లిదండ్రులకు ఆర్డిటి సంస్థకు మంచి పేరుతీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ ఓబులేసు, ఎస్‌టిఎల్ బాలయ్య, ఆర్డిటి సిబ్బంది వెంకటేష్, రవి, కీర్తి, భాను తదితరులు హాజరయ్యారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు

ధర్మవరం, జనవరి 13 ప్రభాతవార్త



బహుమతులను అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం ఆర్టీసి డిపోలో పనిచేస్తు ఉత్తమప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు డిపో మేనేజర్ సత్యనారాయణరావు నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిజాయితీగా నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి ఎక్కడైనా గుర్తింపు లభిస్తుందని గుర్తింపులో భాగంగానే విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ఇలాంటి సత్కారాలు లభిస్తుంటాయని ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ పనిచేసే తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌ఛార్జ్ వెంకటేశులు సికిందర్ శ్రీ రాములు, మల్లికార్జున, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తేదేపా కార్యకర్త ఉక్కన్న మృతి

- నివాళులు అర్పించిన గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, జనవరి 13 ప్రభాతవార్త



ఉక్కన్నకు నివాళులు అర్పిస్తున్న గుండుమల తిప్పేస్వామి

మండల పరిధిలోని బాలేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గునేమోరు బాగలు సర్పంచు నారాయణప్ప, మడకశిర నియోజకవర్గ టిఎన్టీయుసి అధ్యక్షులు బాలేపల్లిరాజు తండ్రి ఉక్కన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఉక్కన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, కన్వీనర్ మద్దనకుంటపన్న, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ మాజీ ఎంపిటిసి రాజేంద్ర, మాజీ డీలర్ పురుషోత్తం, నాగరాజు, నరసింహప్ప, మాజీ సర్పంచు మహంతేష్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, యువ నాయకులు రంగస్వామి, శ్రీకాంత్, మంజునాథ్, రమణ, రామచంద్ర, గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తితో రాణించాలి

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త



విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

క్రీడాకారులు తమ నైపుణ్యతను మరింత పెంపొందించుకుని క్రీడాస్ఫూర్తితో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, కమీషనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మేరకు శనివారం ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందచేశారు. క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ పోటీలను చేపట్టిందన్నారు. త్వరలో జరిగే జిల్లా పోటీల్లో విజేతలు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్లు వరదరాజులు, ఫారుక్, రమణ, షఫి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర గ్రామీణ అభివృద్ధి కమిటీకి ఎంపికైన సర్పంచు కరుణాకర్‌గౌడ్

గుడిబండ, జనవరి 13 ప్రభాతవార్త



సర్పంచు కరుణాకర్‌గౌడ్

మండల కేంద్రం సర్పంచు కరుణాకర్‌గౌడ్ కేంద్ర సుస్థిర గ్రామీణ అభివృద్ధి కిమటీలో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగే సుస్థిర గ్రామీణ అభివృద్ధి, ఆరోగ్య ప్రణాళిక విభాగానికి సంబంధించి జరిగే సమావేశానికి ఎంపికయ్యారు. ఈ నెల 18 నుంచి 20వ తేది వరకు తిరుపతిలో జరిగే సమావేశంలో సర్పంచు కరుణాకర్‌గౌడ్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సుస్థిర గ్రామీణ అభివృద్ధి, ఆరోగ్య ప్రణాళిక విభాగానికి ఎంపికవ్వడం పట్ల సర్పంచు కరుణాకర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# కోడిపందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త



ఎస్ఐ నబీరసూల్ మాట్లాడుతున్న దృశ్యం

సాంప్రదాయ క్రీడల పేరుతో కోడిపందేలు నిర్వహించినా, పేకాట ఆడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నబీరసూల్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే కోడిపందేల కోసం కత్తులు తయారు చేసే వారిపై కేసు నమోదు చేశామన్నారు. కోడిపందేలు వద్దు సాంప్రదాయ పండుగ ముద్దు అన్న చందంగా ప్రతి ఒక్కరు సంతోష వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. జూదమాడి ఆర్థికంగా నష్టపోతే కుటుంబపరంగా ఇబ్బందులు పడే అవకాశం వుందన్నారు. భవిష్యత్తు దృష్ట్యా జూదమాడరాదని ఆయన తెలిపారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లించాలి

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర పెన్షనర్లకు ప్రభుత్వపరంగా రావాల్సిన బకాయిలు చెల్లించే రీతిన తక్షణ చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, కుళ్లాయిబాబు డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 29 లోపు పెన్షనర్లు తమ లైవ్ సర్టిఫికెట్లు అందించాలని వేలిముద్ర వేయాలన్నారు. అందుకు తమ కార్యాలయంలో అందుబాటులో వుంటామన్నారు. అనంతరం పెన్షనర్లకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కర్నూల్ మోడ్రన్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటలు కాదు ఇవి మా కడుపు మంటలు

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త



భోగిమంటలు వేస్తూ అంగన్‌వాడీలు నిరసన తెలుపుతున్న దృశ్యం

న్యాయసమ్మతమైన డిమాండ్లతో నెలకు పైబడి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు విమర్శించారు. శనివారం దీక్ష శిబిరం వద్ద వారు భోగిమంటలు వేస్తూ ఇది సంక్రాంతి పండుగ కాదని తమ కడుపు మంటలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిర్మల, రామకృష్ణ, రమేష్, మల్లికార్జున, మల్లేష్, అంగన్‌వాడి నాయకులు పార్వతి, కళ్యాణి, గంగా, శోభారాణి, బావమ్మ, నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

# మద్దనకుంటలో క్రికెట్ పోటీలు ప్రారంభం

అమరాపురం,జనవరి 13,ప్రభాతవార్త:



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో మద్దనకుంట నవనిర్మాణ యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని రెండు రోజుల క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్దనకుంట నవనిర్మాణ యువసేన సభ్యులు పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం యువసేన నాయకులు మాట్లాడుతూ యువతకు ఉల్లాసంతోపాటు శారిరకంగా, మానశికంగా చురుకుదనం అనేది వస్తుందన్నారు. ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడంతో పాటు అభివృద్ధి లక్ష్యంగా తాము కృషి చేయాలనే సంకల్పంతో మద్దనకుంట నవనిర్మాణ యువసేన సంఘాన్ని ఏర్పాటు చేశామని దీనికి గ్రామ ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు. రెండు రోజుల క్రికెట్ పోటీలను గ్రామ ప్రజల సహకారంతో మరియు యువసేన సభ్యులు చేయుత ద్వారా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటిలను ప్రారంభించడంతో పాటు విచ్చేసిన క్రీడాకారులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు.

# మడకశిరకు తరలివెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు

అమరాపురం,జనవరి 13,ప్రభాతవార్త:



తరలి వెళ్లిన టిడిపి నాయకులు,కార్యకర్తలు

మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మడకశిరలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మడకశిర నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామిని కలవడానికి ముఖ్య నాయకులు,కార్యకర్తలు మండలం నుండి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ గణేష్,జిల్లా టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి,మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప తదితరుల సమక్షంలో తరలివెళ్లారు. 2024 ఎమ్మెల్యే ఎన్నికల యందు మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరిగా విధులు నిర్వహించిన ఆర్.జయకుమార్‌కు టికెట్ కుటాయించాలని విన్నవించడానికి వారు తరలి వెళ్లారు. అమరాపురం మండలంలో పార్టీ కోసం పనిచేసిన యువకుడుగా జయకుమార్ గుర్తింపు పొందినట్లు ఆయనకు టికుట్ కుటాయించాలని దీనిని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ కోర్సులకు రెండవ విడత అడ్మిషన్లు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

డా॥బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో 2023-24 సంవత్సరానికి సంబంధించి రెండవ విడత అడ్మిషన్లు జరుగుతున్నాయని అర్హత కల్గిన అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్, 2 సంవత్సరాల ఐటీఐ, ఓపెన్ ఇంటర్ పూర్తి చేసినవారు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బిఆర్ఎఒయుఆన్‌లైన్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసినవారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లను సహాయ కేంద్రంలో వెరిఫై చేయించుకొని దరఖాస్తు ఫారమ్ కాపీను ఇంటర్/పాలిటెక్నిక్/ఐటీఐ/ఓపెన్ ఇంటర్, 10వ తరగతి మార్కుల జాబితా, కాస్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు ప్రతులను కళాశాల సహాయ కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. రెండు, మూడవ సంవత్సరం అభ్యాసకులు ట్యూషన్ ఫీజును ఈనెల 31వ తేదీలోగా చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు సహాయ కేంద్రంలో నేరుగా లేదా సెల్ నంబర్ 73829 29762కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# వీరేంద్రహెగ్డే ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్టు వారికి కృతజ్ఞతలు-గుండుమల

మడకశిర జనవరి 13 ప్రభాతవార్త;



ట్రస్టు ఛైర్మన్ దినేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న గుండుమల

మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ గుండుమల తిప్పేస్వామి వారి అభ్యర్థన మేరకు సత్యసాయి జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాలు మరియు మడకశిర మున్సిపాలిటీని శ్రీధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారు దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చినందుకు గౌరవనీయులు పెద్దలు శ్రీవీరేంద్రహెగ్డే కు శ్రీధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారికి మడకశిర నియోజకవర్గం ప్రజల తరపున మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధన్యవాదాలను తెలియజేశారు. మడకశిర ప్రాంతంపై అపార అభిమానాన్ని మరొక్కసారి చాటుకొని పదేళ్ల నుండి ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్‌వారితో మాట్లాడి కార్యక్రమాన్ని మడకశిరనియోజకవర్గానికి తీసుకువచ్చేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి మడకశిర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలను తెలియజేస్తున్నారు. ఈ ధర్మస్థల గ్రామీణాభివృద్ధి పథకంద్వారా మహిళలకు, విద్యార్థులకు, రైతులకు,యువత కు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడును. ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యకలాపాలు త్వరలోనే మొదలవుతాయని ఈ కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గం ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా శ్రీధర్మస్థల మంజునాథస్వామి గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ డైరెక్టర్ దినేష్ మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలియజేశారు.

# చెక్‌పోస్టుల ద్వారా అక్రమ మద్యాన్ని అరికడుతున్నాం-ఎస్ఐ లోకేష్

మడకశిర జనవరి 13 ప్రభాతవార్త;



పట్టుబడ్డ మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ లోకేష్

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ మరియు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో డైనమిక్ చెక్‌పోస్టులను ఏర్పాటుచేసినట్లు ఎస్ఐ లోకేష తెలిపారు. ప్రశాంతతకు విఘాతం కలుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల నేపథ్యంలో కర్ణాటక ప్రాంతం నుండి మద్యం తరలించే వారిపై నిఘాను మమ్మురం చేశారు. అక్రమ ఇసుక దందా, మట్కా, పేకాట కేంద్రాలపై దాడులు నిర్వహించి నెల రోజుల వ్యవధిలో 11 ఎక్సైజ్ కేసులు, 12 మట్కా కేసులను నమోదు చేశామన్నారు. ఇందులో భాగంగానే శనివారం మడకశిర నగరపంచాయతీ వజ్రపాళ్యంకు చెందిన డీలర్ నాగరాజు వద్ద నుండి కర్ణాటకకు చెందిన ఓటి 180 మి॥లీ॥ మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని నాగరాజును అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ లోకేష్ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైన అసాంఘీక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ లోకేష్ తెలిపారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కంబదూరు జనవరి 13 ప్రభాతవార్త



సమావేశ దృశ్యం

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశమని వికసిత్ భారత్ సంకల్పయాత్ర కో ఆపరేటివ్ బిజెపి జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు.



కంబదూరు మండల కేంద్రంలో శనివారం బిజెపి నాయకులు అధికారులతో కలిసి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నరేంద్ర మోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వాటి అమలు గూర్చి లబ్దిదారులకు బిజెపి నాయకులు,అధికారులు వివరించారు. ప్రధానంగా ఎల్ఈడి టివి ద్వారా మోడి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్ రాజు,వైఎస్సార్ కాంతి పథం ఎపిఓ రాజశేఖర్,బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ గంగాధర, కంబదూరు బిజెపి మండల కన్వీనర్ బిల్లే గోపాల్, స్థానిక నాయకులు తిమ్మప్ప, లింగమూర్తి, బిజెపి నాయకులు రాము,రవి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ నెట్‌వర్క్ టవర్‌ను జనావాసాల మధ్య ఏర్పాటు చేయొద్దు..!

- మేజర్ పంచాయతీ అధికారులు, పాలకవర్గానికి కోరుతున్న 1వ వార్డు ప్రజలు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త



టవర్ నిర్మాణానికి పనులు చేస్తున్న దృశ్యం

పట్టణంలోని 1వ వార్డు ఉల్లిగడ్డలవారి వీధిలో జనావాసాలు, పాఠశాలల మధ్య ఎయిర్‌టెల్ సంస్థకు చెందిన మొబైల్ నెట్‌వర్క్ టవర్ నిర్మాణ పనులను మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గం స్పందించి తక్షణం నిలిపివేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇక్కడ టవర్ నిర్మాణం పూర్తి అయితే దాని ద్వారా వెలువడే రేడియేషన్ ప్రభావంతో ప్రజలు, పిల్లలు దీర్ఘ కాలిక, ప్రాణాంతక రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. టవర్ ఏర్పాటు చేయనున్న స్థలం చుట్టూ నివాస గృహాలతోపాటు ఉర్దూ, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలు ఉన్నాయని అందులో దాదాపు 2వేల మంది విద్యార్థులు చదువుకొంటున్నారన్నారు. జనావాసాల మధ్య టవర్ నిర్మాణం నిబంధనలకు విరుద్ధమే అయినా ఆ నిబంధనలు ఇక్కడ అమలుకు నోచుకోవడంలేదన్నారు. ఇప్పటికే భూమి చదును, పిల్లర్ల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని వెంటనే స్పందించి పనులు నిలిపివేయించి అనుమతులు రద్దు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులు, పాలకవర్గం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

07ATP13_07ATP13.qxd 13-01-2024 PM 11:14 Page 1



## చెరువులోకి దిగి నిరసన తెలిపిన అంగన్‌వాడీలు



చెరువులోకి దిగి అంగన్‌వాడివర్కర్లు నిరసన తెలుపుతున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 13 ప్రభాతవార్త**

అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె శనివారం 33వ రోజుకు చేరింది. ఈ సందర ్భంగా వారు చెరువులోకి దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మి సంఘం జిల్లా అధ్యక్షులు సూరి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్య క్రమాలు ఉధృతం చేస్తామన్నారు. నెలరోజులకు పైగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వానికి కరుణ కణికరం లేదన్నారు. డిమాండ్లు నెరవేరిచే వరకు అనేక రూపాల్లో కార్య క్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, భాస్కర్‌రెడ్డి, పెద్దయ్య, నాగభూషణ్, అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు జయలలిత, శశికళ, అనంతలక్ష్మి, రమాదేవి, అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లిలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర



డ్రోన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, జనవరి 13 ప్రభాతవార్త**

మండలంలోని వేములపల్లిలో శనివారం సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అన్ని శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. అగ్రికల్చర్ శాఖ తరుపున డ్రోన్ సహాయంతో మందులను పిచికారి చేసే విధానాన్ని రైతులకు ఫీల్డ్‌లో అవగాహన కల్పించారు. యుబిఐ అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై, ఎస్ఎస్ఐ గురించి ప్రజలకు తెలియచేశారు. మండల వైద్యసిబ్బంది ప్రజలకు టిబి స్కానింగ్, బిపి, షుగర్, హెచ్‌బి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ రామచంద్రారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ లోకేష్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజారమణి, యుటిఐ ఆఫీసర్ అజైర్‌అహమ్మద్, ఆత్మ స్కీం హిమబిందు, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలూరుకోనలో భక్తుల సందడి

**తాడిపత్రిరూరల్, జనవరి 13 ప్రభాతవార్త**



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ధనుర్మాసం పురస్కరించుకుని మండలంలోని ఆలూరుకోన శనివారం భక్తులతో సందడిగా మారింది. కోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

**పుట్లూరు, జనవరి 13 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

మండలంలోని ఎ.కొండాపురం గ్రామానికి చెందిన పరిమి ఓబుళనాయుడు అనే వ్యక్తి వద్ద నుండి శనివారం 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వ విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పరిమి ఓబుళనాయుడును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 11 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సంక్రాంతి ప్రతి ఇంట సిరులు నింపాలి

### రాచానపల్లి పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ.

**అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సిరులు,ఆనందం నింపాలని రాచానపల్లి, అక్కంపల్లి, కొడిమి, ఎన్ఎస్‌కుంట గ్రామాల పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని, రాచానపల్లి,కొడిమి,ఎన్ఎస్‌కుంట, అక్కంపల్లి పంచాయితీలోని ప్రజలకు, మండలంలో నివివిధశాఖ అధికారులకు, సిబ్బందికి, సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాక్షించారు.

## లారీ దూసుకెళ్లిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;** పొలాల్లో గొర్రెలను విడిది చేసి నిద్రిస్తున్న ఇద్దరు యజమానులపై లారీ దూసుకెళ్లడంతో దుర్మరణం చెందిన ఘటన తాలూకాలోని వై.బూదిహాళ్ గ్రామంలో జరిగింది. ఈ ఘటనతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. చెరుకు రవాణాచేసే లారీ లోడు చేసే సమయంలో లారీ వెనకవైపున పొలంలో నిద్రపోతున్న చిత్రదుర్గం జిల్లా మొళకాల్మూరు తాలూకా నాగళహట్టికి చెందిన సిద్ధప్ప(51), ఎర్రిస్వామిల(20)పై లారీ డ్రైవర్ అజాగ్రత్తగా లారీని వెనక మళ్లించే సమయంలో నిద్రపోతున్న వారిని గమనించకపోవడంతో ప్రమాదం జరిగి లారీ టైర్ల కింద నలిగి మృతిచెందినట్లు తెలిసింది. చెరకుతోటలో తమ గొర్రెలను విడిది చేసుకుని పడుకున్న సమయంలో తెల్లవారుజామున 4 గంటల సమయంలో చెరుకులోడు చేసుకుని రివర్స్ చేసుకునే సమయంలో ఈ ప్రమాదం ఘటన జరిగినట్లు, కేసు నమోదు చేసుకున్న బళ్లారి రూరల్ పోలీసులు తెలిపారు. లారీని స్వాధీనం చేసుకుని, కేసును దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



లారీ దూసుకెళ్లడంతో మృతి చెందిన గొర్రెల కాపరులు

## ఇళ్ల చోరీ కేసులో నిందితుడి అరెస్ట్....

### - రూ.9 లక్షలు విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

**బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;**



పట్టుబడిన దొంగ నుంచి కౌల్‌బజార్ పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు నగలు

నగరంలోని కౌల్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ ఇళ్లల్లో చోరీకి పాల్పడిన దొంగను పట్టుకున్న పోలీసులు అతడి నుంచి 180 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు రూ.13,500 విలువైన, 270 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని గౌతమ్‌నగర్‌కు చెందిన గంగాధర్‌నాయక్(22) అనే నిందితుడిని శుక్రవారంనాడు కువెంపునగర్‌లో అదుపులోకి తీసుకొని విచారించగా, పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన నాలుగు ఇళ్ల చోరీకేసుల్లో నిందితుడు ఇళ్లకు కన్నం వేసి బంగారు, వెండి నగలను చోరీ చేసినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి నాలుగు కేసులకు సంబంధించి రూ.9 లక్షలు విలువైన బంగారు నగలతోపాటు రూ.13,500 విలువైన వెండి ఆభర ణాలు, చోరీకి ఉపయోగించి ఒక ఇనుప రాడ్‌ను స్వాధీన పరుచుకున్నట్లు జిల్లాఎస్పీ ప్రకటనలోతెలిపారు. దొంగనుపట్టుకునే కార్యాచర ణలో పాల్గొన్న కౌల్‌బజార్ సీఐ సుభాష్‌చంద్ర, పీఎస్ఐ శ్యాముయేల్, ఏఎస్ఐసోమయ్య, లారెన్స్,సహనాజ్,పీఎస్ఐలు, సిబ్బందినాగరాజు, రాందా సు, కె.ఎస్.సోమప్ప తదితరసిబ్బందికార్య సాధనను ఎస్పీ ప్రశంసించారు.

## శ్రీరాముడి పేరుతో బీజేపీ వారు రాజకీయం చేస్తున్నారు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప

**బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;**

శ్రీరాముడి పేరిట అధికారం కొరకు బీజేపీ వారు రాజకీ యం చేస్తున్నారని మాజీ ఎంపీ వి.ఎస్. ఉగ్రప్ప ఆరోపిం చారు. బళ్లారిలో పత్రికా గోష్టిలో మాట్లాడిన ఆయన శ్రీరాముడు భగవత్ స్వరూపుడు, ఆయన ధర్మ పాలన, రాజరికం ప్రపంచంలో ఆదర్శనీయమని, శ్రీరాముడిని ఏ రాజకీయ పార్టీ రాజకీయంగా వాడుకోకూడదని చెప్పారు. పార్లమెంట్‌లో దేశం అభివృద్ధి, రక్షణ దృష్ట్యా చట్టాల రచన, మార్పులు జరగడం సహజం. గతంలో లోక్‌సభ ఎంపీగా తనకున్న అనుభవంతో తిరిగి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ టికెట్ ఇస్తుందన్న విశ్వాసం తనకున్నదని తెలిపిన ఆయన బళ్లారి నుంచి మళ్లీ పోటీ చేసేందుకు అవకాశం ఇస్తారన్న విశ్వాసం ఉన్నదన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వెళ్లడంలేదని తెలిపిన ఆయన, వీలు చూసుకుని వెళ్తానని చెప్పారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు కల్లుకంభ పంపాపతి, వెంకటేష్‌హెగడే, రవి తదితరులు పాల్గొన్నారు.

## హంపీ ఉత్సవాల కోసం చురుగ్గా స్వచ్ఛతా కార్యం



హంపీ ఉత్సవాల కోసం సిద్ధమవుతున్న వేదిక స్థలాలు

**బళ్లారి, జనవరి13, ప్రభాతవార్త;**

హంపీ ఉత్సవం-2024 నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా నగరాభివృద్ధి శాఖ, హొస్పేట నగరసభ, కమలాపుర పురసభ, హంపీ గ్రామ పంచాయతీల సంయుక్తాధ్వర్యంలో శనివారంనాడు ఉత్సవాల కోసం సిద్ధం చేసే వేదికల వద్ద స్వచ్ఛతా కార్యం చేపట్టారు. 2023-24 సంవత్సరపు హంపీ ఉత్సవం ఫిబ్రవరి 2, 3, 4వ తేదీల్లో మూడు రోజులపాటు జరగనున్నాయి. ఉత్సవాలు జరిగే హంపీలోని గాయత్రీపీఠం ముఖ్య వేదికతోపాటు హంపీలోని ప్రముఖ స్మారకాల స్థలాల స్వచ్ఛతకు వందలాది మంది పౌర కార్మికులు వినియోగించి స్వచ్ఛతా కార్యాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## సంక్రాంతి పండుగ ప్రతి ఇంట ఆనందం నింపాలి

### కట్టకిందపల్లి పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి.

**అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట ఆనందం నింపాలని కాటీగానికాల్వ,కట్టకిందపల్లి,ఆలమూరు గ్రామాల పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గ్రామాల్లోని ప్రజలకు,మండలంలో నివివిధశాఖ అధికారులకు,సిబ్బందికి,సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు,కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరుసంపదలతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాక్షించారు.

## సంక్రాంతి పండుగ ప్రతి ఇంట సిరులు నింపాలి

### పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా.

**అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సిరులు, ఆనందం నింపాలని కామారుపల్లి, కురుకుంట, చిన్నంపల్లి,రుద్రంపేట పంచాయితీల కార్యదర్శి హిదయతుల్లాతెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు, పాత్రికేయులకు,మండలంలోనివివిధ శాఖఅది కారులకు,సిబ్బందికి, సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలకు అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరిసంపదులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాక్షించారు.

## సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలి

### రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్.

**అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఒక్కరి జీవితాల్లో సిరులు,ఆనందం నింపాలని రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచానపల్లి గ్రామ పంచాయితీలోని ప్రజలకు,సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు,రైతులు,కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాక్షించారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు బహుమతులు ప్రదానం



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న పారిశ్రామికవేత్త హరీష్‌రెడ్డి

**నంబులపూలకుంట, జనవరి 13, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు మండల పరిధిలోని పెడబల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం.హరీష్‌రెడ్డి రూ. 50వేలు విలువ చేసే బహుతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, ఎంపిపిలు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవైకుంఠ నారాయణస్వామి ఆలయ నిర్మాణానికి ఇంటింటికి వెళ్ళి విరాళాల సేకరణ



విరాళం అందజేస్తున్న పారిశ్రామికవేత్త హరీష్‌రెడ్డి

**నంబులపూలకుంట, జనవరి 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నడిమిబొట్లు కొండపై నూతనంగా నిర్మించబోతున్న శ్రీ వైకుంఠనారాయణస్వామి ఆలయ నిర్మాణానికి వైకుంఠ నారాయణస్వామి సేవా ట్రస్ట్ సభ్యులు ఇంటింటికి వెళ్ళి విరాళాలు సేకరణ కార్యక్రమానికి శనివారం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా మండల పరిధిలోని పెడబల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త హరీష్‌రెడ్డి రూ. 10వేల రూపాయలు విరాళం అందజేసి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారాలు అందిస్తారని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో నడింబొట్టు కొండ వద్ద వైష్ణవ దేవుడైన శ్రీవైకుంఠ నారాయణస్వామి దేవస్థానం నిర్మించబోతున్నారని తెలిసి చాలా సంతోషం ఉందని, ఆ దేవుడు మండల ప్రజలకి, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, వైకుంఠనారాయణ స్వామి సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతి ప్రతి ఇంట సంతోషం నింపాలి

### పంచాయితీ కార్యదర్శి ముత్యాలరెడ్డి

**అనంతపురం రూరల్,జనవరి13ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సంతోషంనింపాలని రూరల్ పంచాయితీ కార్యదర్శి ముత్యాలరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు, మండలంలో నివివిధ శాఖ అధి కారులకు, సిబ్బందికి,సచివాలయా ఉద్యో గులు, వలంటర్లీలు,కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనందం,సంతోష హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాక్షించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

### - ఉరవకొండలో ఘనంగా మెల్విన్‌జోన్స్ జయంతి

**ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త**



అన్నదానం నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

లయన్స్‌క్లబ్ ఇంటర్ నేషనల్ వ్యవస్థాపకులు మెల్విన్‌జోన్ ్స జయంతిని పురస్కరించుకొని ఉరవ కొండ లయన్స్‌క్లబ్ శనివా రం పట్టణంలోని ప్రైవేటు బస్టాండులో అన్నదానం నిర్వహించింది. తొలుత మెల్విన్ జోన్స్ చిత్రపటా నికి పూలమాలవేసి నివా ళులర్పించిన అనంతరం బస్టాండులో వందలాది మందికి అన్నదానం నిర్వ హించారు. ఈ సందర్భం గా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ తోటివారికి, సమాజానికి సేవ చేయాలన్న తలంపుతో మెల్విన్‌జోన్స్‌చే స్థాపించబడిన లయన్స్‌క్లబ్ నేడు ప్రపంచ దేశాల్లో వేలాది శాఖలుగా విస్తరించి ఉచిత ఆరోగ్య శిబిరాలు, పేద విద్యార్థు లు, క్రీడాకారులకు ప్రోత్స హకాలు అందిస్తున్నదన్నారు. సమాజ శ్రేయస్సు కోసం తమ సొంత నిధులను వేచ్చిస్తూ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యం.సి.జయకృష్ణ, కోశాధికారి బి.శ్రీరాములు, ప్రతినిధులు యం.సి.నాగభూషణ, సి.నాగేశ్వరరావు, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, బి.లక్ష్మినారాయణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి బ్యాళ్ల శివప్రసాద్ రాజీనామా

**ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న పీఏసీఎస్ డైరెక్టర్ బ్యాళ్ల శివప్రసాద్

పట్టణానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి బ్యాళ్ల శివప్రసాద్ పార్టీతోపాటు పీఏసీఎస్ డైరెక్టర్ పదవికు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ఏకపక్ష దోరణి, పార్టీ క్యాడర్‌పట్ల గౌరవం లేకుండా వ్యవహరిస్తున్న తీరుతో విసిగిపోయి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా తన విషయంలో ఆయన చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. తన వార్డుకు సంబంధించిన విషయాలను చర్చించకుండా కేవలం వ్యక్తిగతంగా ప్రతిఒక్క విషయాన్ని డబ్బుతో ముడిపెడుతూ ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పార్టీ క్యాడర్ అనేక రకాలుగా వ్యతిరేకిస్తున్నా తన ప్రవర్తన మార్చుకోకుండా ఉరవకొండ మేజర్ పంచాయతీలో అనేక రకాలుగా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా, కొందరు వార్డు సభ్యులు పంచాయతీ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నా చేసినా పట్టించుకోకపోగా ఆందోళన చేసిన వారిని మీరు ఉంటే ఉండండి పోయే వాళ్ళు పోండి అని చెప్పారన్నారు. దీంతో వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలమైన తాను అవినీతిని చూస్తూ ఉండిపోవడంతప్ప ఏమీ చేయలేక బాధపడాల్సి వస్తోందన్నారు. అనేక విషయాలకు బాధపడి ఉండలేక రాజీనామా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని బ్యాళ్ల శివప్రసాద్ వివరించారు.

## ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకూ సమ్మెను కొనసాగిస్తాం



సీడీపిఓ కార్యాలయం ముందు బైఠాయించిన అంగన్‌వాడీలు

**ఓబుళదేవరచెరువు, జనవరి 13, ప్రభాతవార్త**

ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. స్థానిక సీడీపిఓ కార్యాలయం ముందు శనివారం నల్లమాడ, ఓడీసి, అమడగూరు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పెద్ద ఎత్తున చేరుకుని 33వ రోజూ సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీలు మాట్లాడుతూ.... ప్రభుత్వం అంగన్‌వాడీలను 6 సార్లు చర్చలకు పిలిచి వేతనాలు ఇప్పట్లే పెంచలేమని పాతపాడి బయటకు నెట్టివేయడం చాలా బాధాకరం అన్నారు. నా అక్కచెల్లెమ్మలు అంటూ ఉపన్యాసాలు చేసే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలను రోడ్డుపై నిలబెట్టడం మంచిది కాదన్నారు. అధికారులు అంగన్వాడీలను సమ్మె విరమించి విధుల్లోకి చేరమని వత్తిడి చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా సమ్మె విరమించే ప్రసక్తేలేదనా న్నరు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మినారాయణ, శ్రీరాములు, కుళ్లాయప్ప, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఆశీర్వాదమ్మ, రంగమ్మ,ఆదిలక్ష్మి, సర స్వతి, భారతి, కళావతి, సుహాసిని, శ్యామల, విజయ, స్వర్ణకుమారి, పద్మ, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బలిజల సంక్షేమం దిశగా అడుగులు వేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న పెదరాసు

**ఓబుళదేవరచెరువు, జనవరి 13, ప్రభాతవార్త**

బలిజల సంక్షేమానికి బలిజ కులస్తుల ఒదరూ కలసికట్టుగా ఉండా అభివృద్ధి, సంక్షేమం దిశగా అడుగులు వేద్దామని తేదేపా సీనియర్ నేత పెద్దరాసు సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఒప్రైవేటు పాఠశాల ఆవరణంలో బలిజల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగా సుధాకర్, శివశంకర్, గవ్వల శ్రీనివాసులు, పసుపులేటి రమేష్‌లు పాల్గొని మాట్లాడుతూ...బలిజలు అన్ని రంగాల్లో పురోగమణ దిశగా ముందుకు సాగాలంటే ఆర్థిక వనరులు మెరుగుపరచుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే నాణ్యమైన విద్యను సముపార్జించినప్పుడే అది సాధ్యం అవుతుందన్నారు. విద్యతో పాటు ఇతర శాస్త్ర సాంకేతిక రంగాల్లో మంచి నైపుణ్యం సాదించినప్పుడే మనం అన్ని రంగాల్లో రాణిస్తామన్నారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మన సామాజిక వర్గానికి టికెట్ వస్తే బలిజలంతా ఒక్కటై మన కులస్తులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందినస్థానిక బలిజ సామాజికవర్గం నేతలు పాల్గొన్నారు.

## ఆలయానికి అఖండ దీప స్థంబాలు వితరణ

**ఓబుళదేవరచెరువు, జనవరి 13, ప్రభాతవార్త**



దీపం చిమ్మెలు అందచేస్తున్న దాతలు

మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెసిన కలియుగ దైవం శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆల యానికి మండల కేంద్రానికి చెందిన హోటల్ రుద్రారెడ్డి కుటుంబ సభ్యులు శనివారం రూ 10 వేలు విలువ చేసే పంచలోహ అఖండ దీపం చిమ్మెలు రుద్రారెడ్డి కుటుంబ సభ్యులు అందచేయడం అభినందనీయమని పచ్చార్ల పేర్కొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశిల్దార్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తలుపుల,జనవరి13,ప్రభాతవార్త:**

స్థానిక తహశిల్దార్ కార్యాలయం నందు వార్త క్యాలెండర్‌ను తహశిల్దార్ శ్రీదర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికి తీసి వార్తల సేకరణలో తనకు సాటి లేరని నిరూపించుకొని ముందుకు పోతున్న వార్తా పత్రికకు అభినం దనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్,ఐ శ్రీనా,మండల సర్వేయర్, వి,ఆర్,ఓ మోహన,సిపిఐ నాయకుడు హసాన్,అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల వారి ఆలయ నిర్మాణానికి హసనాపురం చంటీ విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బీజేపి నాయకులు హసనాపురం చంటీ

**తనకల్లు, జనవరి 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దిగినేపల్లి గ్రామంలో శ్రీసీతారామాంజనేయ దేవాలయం నిర్మాణానికి బీజేపి పార్టీ శ్రీసత్యసాయి జిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటీ శనివారం రూ. 15000 రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానకీరామ్, ధార్మిక సెల్ జిల్లా కోకన్వీనర్ బాలాజీ, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, బావా ఫక్రుద్దీన్, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి నరేష్, ఎస్సి మోర్చా జిల్లా ట్రెజరర్ సురేష్, మండల ఉపాధ్యక్షులు సురేంద్ర, ఆంజినేయులు, దిగినేపల్లి గ్రామస్తులు నరసింహులు, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

